# సెవెనప్ 'డ్యాన్స్ ఆన్'



సాక్షి ప్రతినిధి, బెంగళూరు :నృత్య ఔత్సాహికులకు సరైన వేదికను కల్పించడంలో భాగంగా శీతల పానీయం సెవనప్... పోటీలకు శ్రీకారం చుట్టింది. కన్నడ హీరో పునీత్ రాజ్‌కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కర్ణాటకతో పాటు తమిళనాడు, కేరళల్లోని 13 నగరాల్లో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు పెప్సీకో ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ రుచిరా జైట్లీ తెలిపారు. ఈ పోటీల్లో బహుమతులుగా రూ.51 లక్షలను అందజేస్తామని వెల్లడించారు. పోటీలకు ప్రాథమిక అర్హతను సాధించే జట్లు బెంగళూరు, చెన్నైలలో జరిగే ప్రాంతీయ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఫైనల్స్‌ను చెన్నైలో నిర్వహిస్తామని ఆమె తెలిపారు.